# టీచర్ రజని

అది ఒక మహానగరం. ఆ నగరంలో ఓ పబ్లిక్ స్కూలు. నిజానికది పబ్లిక్ స్కూలు కాదని చెప్ప వచ్చు. ఆ స్కూలు వాతావరణమే చాలా విచిత్రంగా వుంటుంది. నిజానికది స్కూలు అయినా ఇల్లు ఇనబడే ఆ స్కూలులో అనేకమంది నివసిస్తున్నారు. కొన్ని గదుల్లో తరగతులు జరుగుతుంటే ఆ ప్రక్క గదుల్లోనే చాలామంది స్టూడెంట్స్, ఇంకా చెప్పాలంటే ఉద్యోగాలు చేసే పెళ్లికాని కుర్రాళ్లు కూడా అక్కడే వుంటుంటారు.

సరిగ్గా ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ఆ స్కూలు ప్రారంభం అవుతుంది. తొమ్మిదిన్నర కాగానే స్కూలు గేటు క్లోజ్ అవుతుంది. ఇక ఆ తర్వాత లేటుగా వచ్చిన పిల్లలకు బడితపూజే! లేలేత పసిడి బుగ్గల ఆ చిన్నారుల శరీరాలు ఆ స్కూలు ప్రిన్సిపాల్ కొట్టిన దెబ్బలకు ఎర్రగా కందిపోతాయి. ప్రతిరోజూ ఏదో ఒక పనిష్మెంట్ పేరుతో టీచర్లు కొట్టే దెబ్బలతో భవిష్యత్ జాతి నిర్మాతలైన ఆ చిన్నారుల హాహాకారాలతో ఆ స్కూలు కాంపౌండ్ ప్రతిధ్వనిస్తూంటుంది.

ప్రతిరోజూ ఈ కార్యక్రమం ఆ స్కూలులో చాలా మామూలు విషయం. అయితే ఆ స్కూలు ఆఫీస్ రూమ్ ప్రక్క గదిలోనే వుండే శేఖర్‌కి ప్రతిరోజూ పిల్లల్ని చావచితకగొట్టే ఈ సన్నివేశం చూస్తుంటే అతని హృదయం ద్రవించుకుపోతుంటుంది. ప్రిన్సిపాల్‌ని, ఆ టీచర్లని గట్టిగా అడగాలనుకొంటుంటాడు. కాని మా స్కూలు, మా ఇష్టం. మధ్యలో నీకేమిటి సంబంధం అని వాళ్లు ప్రశ్నించవచ్చు. అదీ నిజమే. అయితే ఏదో ఒకరోజు ఈ విషయం గురించి గట్టిగా అడగాలనుకొని అతను ఒక నిర్ణయానికొచ్చాడు. స్కూలు మేనేజ్‌మెంట్ వింటే సరేసరి. లేకపోతే తను పని చేస్తున్న దినపత్రికలో "విద్యార్థులపై టీచర్ల దౌర్జన్యం" అనే వార్త రాసిపారేద్దామని అతను నిశ్చయించుకున్నాడు.

ఆ స్కూలులో మేల్ టీచర్లకంటే లేడీ టీచర్లే ఎక్కువ. ప్రిన్సిపాల్‌తో సహా ఆ స్కూలులో ఒకే ఒక మేల్ టీచర్ వున్నాడు. మిగతా వాళ్లంతా మేడమ్‌లే. చిత్రమైన విషయమేమిటంటే అంత మంది టీచర్లున్న ఆ స్కూలులో అద్భుతంగా పాఠాలు చెప్పే టీచర్ ఒక్కరేనంటే ఆశ్చర్యంగా వుంటుంది.

అంత గొప్పగా పాఠాలు చెప్పే ఆ పంతులమ్మ స్కూలుకి లేటుగా వస్తుందంటే ఎంత ధైర్యం ఆమెకు అని ఏమీ అనుకోనవసరంలేదు. ఎందుకంటే ఆ స్కూలు మేనేజ్‌మెంట్ వాళ్లదే కాబట్టి. స్వయంగా ఆమె ప్రిన్సిపాల్ మేనకోడలు అవడంతో ఏమీ చేసినా చెల్లుతుంది. అందుకని ఆమె స్కూలుకెందుకు లేటుగా వచ్చిందని ప్రశ్నించే ధైర్యం ఏ విద్యార్థికీ లేదు. అఫ్‌కోర్స్! ఆమె స్కూల్‌కి రావాలంటే దాదాపు 15 కిలోమీటర్ల దూరం నుంచి రావాల్సి వుంటుంది. అయితే అది వేరే విషయం అనుకోండి.

అత్యద్భుతమైన పర్సనాల్టీ కాదు ఆమెది. మరీ అంత ఎత్తుగా వుండదు కాని అలా అని పొట్టీ కాదు. నిండైన విగ్రహం కాకున్నా ఆమె గొంతు మాత్రం గంభీరం. బహుశా పాఠాలు చెప్పి చెప్పి ఆమెకు ఆ గంభీర్యం వచ్చి వుండవచ్చు.

పాతికేళ్ల పరువం... ఆల్చిప్పలాంటి కళ్లు.

ఎప్పుడూ మొహంలో చెరగని చిరు నవ్వు.

కొద్దిగా నొక్కుల జుట్టు.

గంభీరమైన గొంతు...


పదహారణాల తెలుగు ఆడబడుచు రూపం...

బియస్సీ, బి.ఇడి డిగ్రీలు... వెరసి టీచర్ రజని.

కొన్ని అందాలు వంటికి నచ్చేవి అయితే మరికొన్ని అందాలు కంటికి నచ్చేవి. మనసుకు నచ్చే అందాలు బహుశా ఈ ప్రపంచంలోనే అరుదు అని చెప్పవచ్చు. అలా మనసుకు నచ్చే అందం రజని టీచర్‌ది.

ఆమె నవ్వు... నవ్వంటే వెకిలి నవ్వు కాదు... వెర్రి నవ్వు కాదు. సుందర సుమధుర దరహాసం. గులాబీ రేకుల్లాంటి ఆమె పెదవులే నవ్వుతున్నాయో, కలువ రేకుల్లాంటి ఆమె కన్నులే నవ్వుతున్నాయో, బయటకి కనిపిస్తూ కాంతిరేఖలు విరజిమ్మే ఆమె తనువులోని అణువణువు నవ్వుతుందో... గత రెండు సంవత్సరాలుగా ఆ స్కూలు బిల్డింగ్‌లోనే వుంటున్న శేఖర్‌కి ఇప్పటికీ అర్థం కాదు.

సల్వార్, కమీజ్‌లలో వయసుని అరెస్ట్ చేసి, జీన్స్ మిడ్డీస్, రకరకాల ఫ్యాషన్ డ్రెస్‌లతో మగవాళ్లని వెర్రెక్కించి 21వ శతాబ్దపు వేగంతో దూసుకుపోతున్న ఈ ఫ్యాషన్ ప్రపంచంలో కూడా ఆమె మామూలు తెలుగింటి అడ



రంగారెడ్డి చంద్రశేఖర్

ఛడుచులా వుండటం ఆమె ప్రత్యేకతా? లేక ఆమె ఓేస్టు అంతేనా? అయితే సహజ సిద్ధమైన హుందాతనం ఆమెకో ప్లస్ పాయింట్.

స్త్రీ హృదయం సుకుమారం... ఆమె మనసు నవనీతం... ఆమె గుండె వెన్నముద్ద... ఈ



మాటలు ఎవరన్నారో తెలీదు కాని ఎన్నో ప్రత్యేకతలున్న రజనీ టీచర్ కూడా పిల్లల్ని ఎందుకు కొడుతుందో శేఖర్‌కి అర్థంగాక అప్పు డప్పుడు అమెని అడగాలనుకొని ఆఖరి నిమి షంలో ఎందుకో అడగలేకపోతుంటాడు.

వరదగోదారి పరవళ్లు...

ఎగసిపడే సముద్ర కెరటాల అలలు...

శరద్ఋతువులో పున్నమిచంద్రుని వెన్నెల సోనాలు... సంధ్యా సమయంలో ఏటి ఒడ్డున కొబ్బరి చెట్ల నీడలు...

వసంత కాలంలో కోకిల కుహూ... కుహూలు... వీటిలో రజనీ టీచర్ చెప్పే పాఠాలకి ఏ పోలిక సరిపోతుంది. ఊహూ... రజనీ టీచర్ చెప్పే వే ఆఫ్ టీచింగ్ కన్నా ఇవేమీ అందంగా వుండవు. శేఖర్ మనసులో అను కొన్నాడు.

ప్రతిరోజూ ఆ స్కూలు పిల్లలతోపాటు అమె పాఠాలు వినడం అతనికి కూడా అలవాటు. అమె పాఠాలు చెప్పే క్లాస్‌రూమ్ ప్రక్కనే అతని రూమ్ వుండటంతో అమె చెప్పే పాఠాలు అన్నీ అతనికి వినబడుతుంటాయి. శేఖర్‌కి పెళ్లి కాలేదు కాబట్టి అతనే స్వయంగా వంట చేసుకొంటుం టాడు. అప్పుడప్పుడు చేస్తున్న వంట విషయం కూడా మరచిపోయి అమె పాఠాలలో లీనమైపోతుంటాడు. ఇంతకీ రజనీ టీచర్ చెప్పే పాఠం అంత గొప్పగా వుంటుందా? లేక అమె చెప్పే విధానం అద్భుతంగా వుంటుందా?

శేఖర్‌కి అమె సైన్స్ పాఠాలు వినేటప్పుడు అతను చదువుకునే రోజులు గుర్తుకొచ్చాయి. తాను తను పదోతరగతి చదివే రోజుల్లో...

సైన్స్ మేడమ్ లత ఎంత గొప్పగా చెప్పేది. లత టీచర్ ఎంత మధురంగా పాఠాలు చెబుతుందో మనిషి కూడా అంత అందంగా వుండేది. స్టన్నింగ్ బ్యూటీగా వుండే లతా టీచర్ అంటే శేఖర్‌కి ప్రత్యేకమైన అభిమానం... తనని ముద్దుగా పరేయ్ శేఖర్ అని పిలిచేది. క్లాస్‌లోని అల్లరి పిల్లలు అమెని ఏడిపించేవాళ్లు... ఒకడు ప్రేమ్‌నగర్‌లో వాణిశ్రీలా వుందిరోయ్ అంటే మరొకడు పాఠాలు నేర్పేటి పంతులమ్మ... ప్రేమ పాఠాలు చెబుతావా చిలకమ్మా... అంటూ లత టీచర్ మీద కామెంట్స్ చేసేవారు. అమె ఇప్పుడు ఎక్కడుందో... ఆ రోజుల్లో లత టీచర్ చెప్పే పాఠాలే ఇప్పుడు రజనీ మేడమ్ చెబుతుందా అనిపిస్తోంటుంది. రజనీ టీచర్ చెప్పే పాఠాలు వింటున్నప్పుడల్లా లత మేడమ్ గురించిన గత జ్ఞాపకాలు అతన్ని వెంటాడు తున్నాయి.

టీచర్లు ఎంతోమంది వుండొచ్చు. కాని అందరూ గొప్పగా పాఠాలు చెప్పలేరు. అద్భు తంగా పాఠాలు చెప్పే టీచర్ దొరకడం ఆ విద్యా ర్థులకి ఓ వరం. అందంగా, శ్రావ్యంగా టీచింగ్ చేయడం ఓ కళ. ఆ కళలో అందెవేసిన చేయి రజనీ టీచర్‌ది. సెలయేటి గలగలలు... ఎల కోయిల కువకువలు అమె పాఠాలలో వినిపిస్తుంటాయి.

అమె చెప్పే పాఠాలు సరిగా వింటున్నాడో లేదో కాని ఆ క్లాసులో 'డుంబు' ఒకడే అల్లరి చేస్తున్నాడు. ఎర్రగా, బొద్దుగా, ముద్దుగా వుండే ఆ కుర్రాడికి శేఖర్ రూమ్మేట్స్ పెట్టిన నిక్‌నేమ్ డుంబు. ఎప్పుడూ చలాకీగా, హుషా రుగా వుండే డుంబు అసలు పేరుకన్నా ఆ పేరు తోనే బాగా పాపులర్ అయ్యాడు. అల్లరి చేయ డానికే స్కూలుకి వస్తున్నాడా అన్నట్లు ఎప్పుడూ ఆ అబ్బాయికి పనిష్మెంట్లే. పేదింటి పిల్లవాడు కావడంతో సరిగా స్కూలు ఫీజు కట్టలేకపోవడం వల్ల డుంబుని తరగతి గది బయట నిలబెట్టేవారు. శేఖర్‌కి ఎందుకనో డుం బుని అలా చూస్తే జాలికలిగేది. అంకుల్ అని ఆప్యాయతతో పలకరించే డుంబు అంటే అత నికి ప్రత్యేక అభిమానం.



## తల్లిని కాదన్న దివ్య

ఇటీవల దివ్యభారతి తన తల్లితో పోట్లా డిందట. తను చేసే పనుల్లో తల్లిని ఎలాంటి విధంగాను జోక్యం చేసుకోవద్దు అని అందట. తను ఇపుడు పెద్దదై (వయసుదై) పోయిందట. తనకిష్టం వచ్చిన చిత్రాల్లో నటించడానికి ఒప్పు కుంటుందట. తన ఇష్టానుసారమే అవుట్ డోర్ షూటింగ్‌కి వెళుతుందట. తన పనుల్లో (ఎలాం టివైనా) ఎలాంటి జోక్యం చేసుకోవద్దని ఇంకా ఏమేమో మాటలతో తల్లిని దూషించిందట.

డుంబూ! స్టాండ్ అప్ ఆన్‌ద బెంచ్... అనే మాటలు గంభీరంగా వినిపించాయి. ఆ తర్వాత పోలీస్ స్టేషన్లలో పోలీసులు ఖైదీల మీద థర్డ్ డిగ్రీ ప్రయోగించి నట్లు... లాఠీలతో చితక బాదినట్లు... డుంబుని కొట్టే దెబ్బల శబ్దాలు...

అమ్మా! అని గట్టిగా అరచిన కేకతో ఆ స్కూలు కాంపౌండ్ ప్రతిధ్వనించింది.

శేఖర్‌లో ఆవేశం కట్టలు తెంచుకుంది. చేస్తున్న వంట అలానే వదిలేసి వేగంగా వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్ల బంతులకన్నా వేగంగా ఆ క్లాస్ రూమ్‌లోకి అడుగు పెట్టాడు. అప్పటికే డుంబు స్పృహ తప్పి పడివున్నాడు. రజనీ టీచర్ మొహంలో ఏవో మార్పులు... అమెలో ఏదో తప్పు చేసాననే ఫీలింగ్...

పాఠాలు చెప్పే మీకు పిల్లల్ని నిర్దాక్షిణ్యంగా కొట్టే హక్కు లేదు. శేఖర్ గొంతు ప్రతిధ్వనించింది. అలాంటి పరిస్థితిలో కూడా... ఇది మీకు అనవసరం. మా స్కూలు వ్యవహారాల్లో జోక్యం చేసుకోడానికి మీరెవరు? గెటవుట్... అమె గొంతు పాఠాలు చెప్ప డం కన్నా గంభీరంగా మాట్లాడింది.

ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే ఆ తర్వాత రోజు నుంచీ డుంబు స్కూలుకి రావడం మానేసాడు. టీచర్లంటే భయపడే ఒక విధమైన ఫోబియోతో వణికిపోయే డుంబు ఇంటికి వెళ్లి శేఖర్ పరామర్శించాడు.

ఆ సంఘటన తర్వాత రజనీ, శేఖర్‌లు ఒకరినొకరు పలకరించుకోలేదు. వారం రోజుల తర్వాత శేఖర్, రజనీ టీచర్‌ని పలకరించాడు. మీతో కొంచెం మాట్లాడాలి.

ఏంటన్నట్లు కోపంగా చూసింది అమె. ఏంలేదు... మీతో కొంచెం ఏకాంతంగా మాట్లా డాలి. బహుశా మీతో మాట్లాడటం నా జీవి తంలో ఇదే ఆఖరిరోజు కావచ్చు. కొంచెం మేడపైకి వస్తారా? అని పిలిచాడు.

మేడపైన ఏకాంతంగా ఆ ఇద్దరూ... నేను రేపు నా రూమ్ వెకేట్ చేసి వెళ్లిపోతున్నాను. కారణం మీ మీద కోపంతో.

అయితే ఏంటన్నట్లుగా చూసింది ఆ పంతు లమ్మ.

స్త్రీ, పురుషుల మధ్య వుండే ఆకర్షణకన్నా, శారీరక సంబంధం కన్నా ప్రేమ గొప్పది. నేను మిమ్మల్ని ప్రేమించాను. మీరంటే ఇష్టపడ్డాను. మీకు పెళ్లి అయిందనే విషయం నాకు తెలుసు. మిమ్మల్ని ప్రేమించడం అంటే వేరే విధంగా అర్థం చేసుకోకండి. స్త్రీ, పురుషుల మధ్య వుండే ఆకర్షణకన్నా గొప్పదైన శారీరక సంబంధంలేని అమలిన ప్రేమ... ప్లేటోనిక్ లవ్... మీరంటే ఇష్టం... మీరు పాఠాలు చెప్పే వే ఆఫ్ టాకింగ్ అంటే ఇష్టం. మీరు మేడమెట్లు పైకి ఎక్కేటప్పుడు నడిచే నడక అంటే ఇష్టం....మీ చిరునవ్వు అంటే ఇష్టం... నా

రూమ్మేట్స్ అంతా వెళ్లిపోయినా, నాకు ఈ ప్రాంతంలో వుండటం ఎంత మాత్రం ఇష్టం లేకపోయినా మీ మీద నాకుండే ప్రేమ, అభిమానంతో ఈ రెండు సంవత్సరాలు నేను ఇక్కడ వున్నాను.

డిసెంబరు ఇరవై అరు మీ పుట్టిన రోజు అనే విషయం మీరు నాకు ఎప్పుడూ చెప్పలేదు. కాని మీరు చెప్పకున్నా మీ పుట్టిన తేదీ నాకు తెలుసు. మీకు ప్రత్యేకంగా బర్త్‌డే గ్రీటింగ్స్ చెప్పాలనంటే మీరంటే నాకు ఎంత ఇష్టమో ఆలోచించండి. అయితే నేను మిమ్మల్ని ఇంతగా అభిమానిస్తున్న నా మీద మీకు ఎలాంటి అభిప్రాయం వుందో నాకు తెలీదు... అది ఇక తెలుసుకోవలసిన

అవసరం కూడా లేదు...

అందంగా పాఠాలు చెప్పడమేకాదు... పసిడిమొగ్గలాంటి చిన్నారుల్ని కొట్టకుండా పాఠాలు గొప్పగా చెప్పగలగడం అందరికీ చేత కాదు. ముఖ్యంగా అది మీకు చేతకాదు. రేపట్నించి రజనీ టీచర్ అనే ఆమె ఒకప్పటి నా ఫ్రెండ్ అనే విషయం నాకు గుర్తురాదు... ఇంతసేపు నా సుదీర్ఘ ఉపన్యాసం విన్నందుకు మీకు నా ప్రత్యేక కృతజ్ఞతలు. థాంక్యూ వెరీ మచ్... గుడ్‌బై..."

ఆ మాటలు ఎంత స్పాంటేనియస్‌గా అతని నోటి నుంచి వచ్చాయో అంత కన్నా వేగంగా శేఖర్ అక్కడ్నించి వెళ్లిపోయాడు.

కాలం శరవేగంతో పరిగెడుతోంది. 21వ శతాబ్దం రావడానికి కొద్ది రోజుల ముందు... ఆ రోజు డిసెంబర్ 26. ఏడు సంవత్సరాల తర్వాత శేఖర్ తిరిగి హైదరాబాదు వచ్చాడు. అ స్కూలు బిల్డింగ్ నుంచి వెకేట్ చేసిన కొద్ది నెలలకు హైదరాబాద్‌కి గుడ్‌బై కొట్టి మద్రాస్ వెళ్లిపోయి ఒక వార పత్రికలో ఎడిటర్‌గా చేరాడు. ఈ ఏడు సంవత్సరాల కాలంలోను అతను తిరిగి ఆమెని కలుసుకోలేదు. కాని కాలానికి ఎలాంటి గాయాన్నైనా మానిపించే అద్భుత శక్తి వుంది. అదే కాలానికున్న గొప్పతనం. డుంబుని నిర్ధాక్షిణ్యంగా కొట్టిం దనే ఆవేశంలో రజనీ టీచర్ మీద అతనికి కోపం వచ్చిందిగాని మద్రాస్‌లో వున్న ప్రతి క్షణం అతను ఆమెని మరచిపోలేదు. అయితే ఆమెని కలసుకోడానికి అతనికి పట్టుదల, సహజ సిద్ధమైన పురుషహంకారం అడ్డు వచ్చాయి.

ఆడవాళ్లతో స్నేహాలు, ప్రేమలు మనం దగ్గరున్నంతవరకే. ఆ తర్వాత వాళ్లు ఏమీ తెలియనట్లు అంతా మరచిపోతారు. ఎంత మంది లేరు? తన ఫ్రెండ్స్ అమ్మాయిల్ని ప్రేమించి భగ్నప్రేమికులై పగిలిన హృద యాల్ని అరచేతిలో పట్టుకొని తిరిగేవాళ్లు... అంతెందుకు? తనని ప్రేమించినట్లు నటించి హాయిగా మొగుళ్లతో సంసారాలు చేస్తున్న తన మాజీ ప్రేయసిలు ఇప్పుడేమైపోయారు? నా అడ్రస్ వాళ్లకి తెలిసినా కనీసం ఉత్తరం ముక్క అయినా రాయరేం... ఎవరు చెప్పారు? స్త్రీ హృదయం నవనీతమని

అది ఒక పాషాణం...

ఆమె గుండె వెన్నముద్ద...

కాదు రాతి బండ...

అతని మనస్సు ఆడవాళ్ల సైకాలజీని స్టడీ చేస్తోంది. తనలో తనే నవ్వుకున్నాడు. కరక్టే కదా! తను ఈ ఏడు సంవత్సరాలలో ఆమెని కలవలేదు. కనీసం ఆమె అయినా తనని కల వడం మాట అటుంచి ఒక లెటర్ అయినా వ్రాయవచ్చు కదా!

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చార్మినార్ ఎక్స్‌ప్రెస్ దిగి సరాసరి రాంనగర్ చౌరస్తా వచ్చాడు. రజనీ టీచర్‌ని కలవాలని అతని మనసు ఆరాటపడుతోంది. కాని ఎందుకనో స్కూలు దగ్గరికి వెళ్లడానికి అతని మనసు ఇష్టపడలేదు. తన ఫ్రెండ్ ద్వారా ఆమెకు కబురు పంపించాడు సాయంత్రం ఇందిరా పార్క్ దగ్గర వెయిట్ చేస్తుంటాను రమ్మనమని.



## మనీషా— రాహుల్‌ని వదిలేసింది

రాహుల్ రాయ్ —మనీషాకోయిరాల ప్రే మకలాపాలు అందరికి తెలిసినవే! రాహుల్ రాయ్ తన ప్రియురాలి కంటే ఎక్కువ మహేష్ భట్‌ని అభిమానిస్తాడట. మనీషాతో కలిసి వున్న సమ యంలో మహేష్ భట్ ఫోన్ వస్తే మనీషాని వది లేసి తక్షణం మహేష్ భట్ ముందు రెక్కలు కట్టుకుని వాలుతాడ.

ఇదే కారణం వల్ల మనీషా రాహుల్‌ని వది లేసింది.

సరిగ్గా ఆరు గంటలయింది. అతని మనసు ప్రతీ క్షణం ఆరాటపడుతోంది. అతని హృద యం ఆమె కోసం ఎదురు చూస్తోంది. క్షణాలు భారంగా గడుస్తున్నాయి. క్షణ క్షణం అతనిలో టెన్షన్ ఎక్కువవుతోంది. వన్డే క్రికెట్ మ్యాచ్‌లో గెలుపు కోసం ఆఖరి ఓవర్, ఆఖరి బంతికి సిక్సర్ కొట్టాల్సిన బ్యాట్స్‌మన్‌లా వుంది అతని పరిస్థితి. ఆమె వస్తుందా? రాదా? తనకి ఆమె మీద ఏ విధమైన కోపం లేదు. కాని తన మీద ఆమెకి ఎలాంటి అభిప్రాయం వుందో.... అనవసరంగా మద్రాస్ నుంచి ఆమెని చూడటం కోసం వచ్చి తప్పు చేసానేమోననే ఫీలింగ్...

ఎర్రటి పట్టుచీర నిండుగా భుజాల వరకు కప్పుకొని ఆ వస్తున్నది... ఆమె... రజనీ టీచర్... ఆమె ప్రక్కన నడచి వస్తున్నది ఎవరు? డుంబు కదూ! అప్పటికీ, ఇప్పటికి ఆమెలో ఎలాంటి మార్పులేదు.

ఆమె నడకలోని హొయలు... మొహం మీద ఎప్పటికీ చెరగని ఆ చిరునవ్వు... ఆమెల్లో కొత్త అందాలు మరింత హుందా తనాన్ని తెచ్చిపెట్టాయి. ఆదర్శ ఉపాధ్యాయు రాలి ప్రక్కన ఆదర్శ విద్యార్థిలా నడిచి వస్తున్న ఆ ఇద్దర్నీ చూసి యురేకా అని అరవాలని పించింది శేఖర్‌కి.

డుంబులో ఎంత మార్పు... నూనూగు మీసాల నూతనత్వం అతనిలో పరవళ్లు తొక్కుతున్న వరద గోదావరిలా వుంది. డుంబు, శేఖర్‌లు ఒకరినొకరు ఆప్యాయంగా కౌగలించుకున్నారు. ఆమె చేతిలో గ్రీటింగ్స్ పెట్టి 'హేపీ బర్త్‌డే టూ యూ' శేఖర్ అన్నాడు. "థాంక్యూ వెరీ మచ్! నా బర్త్‌డే మీకు గుర్తున్నందుకు ఆమె చిరునవ్వుతో అంది. ముగ్గురూ ఒకరి ప్రక్క ఒకరు నడుచుకొంటూ టాంక్‌బండ్ చేరుకున్నారు.

డుంబుని కూడా వెంట బెట్టుకొని రావ డంలో అంతరార్థం ఏమిటో శేఖర్‌కి అర్థం కావడంలేదు. ఆమెతో ఎలా మాట్లాడాలో అసలేం మాట్లాడాలో కూడా అతనికి తెలి యడంలేదు. అతని నోటి నుంచి మాటలు అస్పష్టంగా వచ్చాయి. రజనీగారూ! ఈ ఏడు సంవత్సరాలు మిమ్మల్ని కలవలేకపోయి నం దుకు నన్ను క్షమించండి. నాకో చిన్న సందేహం. ఇప్పుడు ప్రత్యేకంగా మీరు డుంబుని ఎందుకు తీసుకొచ్చారు? అసలు డుంబూ మిమ్మల్ని ఎలా కలిసాడు? ప్రశ్నల వర్షం...

ఆ విషయం డుంబూనే అడగండి. ఆమె నోటి నుండి గంభీరంగా వచ్చాయి మాటలు.

"నీకు బుద్ధి చెప్పడానికే మేడమ్ నన్ను

తీసుకొచ్చింది" డుంబు నవ్వుతూ అన్నాడు.

"నాకు బుద్ధి చెప్పడానికా?" శేఖర్ ఆవేశంగా అన్నాడు.

"కాను ఆరోజు టీచర్ నన్ను కొట్టి వుండకపోతే ఈ రోజు నేను మెడిసిన్ చదువుతూ వుండేవాడ్ని కాను.

వ్వాట్! నువ్వు మెడిసిన్ చదువుతున్నావా? శేఖర్ బోలెడు ఆశ్చర్యంతో అడిగాడు.

"ఔను యం.బి.బి.యస్. సెంకడ్ ఇయర్.

ఆ రోజు టీచర్ నన్ను కొట్టిందనే భయంతో నేను స్కూలు పూర్తిగా మానేసి చదవుకి గుడ్‌బై కొట్టి ఒక ఇరానీ రెస్టారెంట్‌లో స్వీపర్‌గా చేరాను. చదవనని ఎంత మొత్తుకున్నా వినకుండా మేడమ్ రోజూ మా ఇంటికొచ్చి పాఠాలు చెప్పి నన్ను ప్రైవేటుగా పదో తరగతి పరీక్షలు వ్రాయించింది. ఎస్.ఎస్.సి.లో ఫస్ట్‌క్లాస్ వచ్చింది. మేడమ్ డబ్బులతోనే నన్ను కాలేజీలో జేర్పించి బై.పి.సి. గ్రూపు తీసుకోమంది. ఇంటర్‌లో ర్యాంకు వచ్చింది. మెడికల్ ఎంట్రన్స్‌లో నాకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి ఈ రోజు మెడికో నయ్యానంటే కారణం అమె... రజనీ టీచర్...

> **అన్నిటికన్నా**
>
> ఓ సినీ తారతో అడిగాడు విలేఖరి
> "మీరు అన్నిటికన్నా ఇష్టపడే ఆట ఏది?"
> "లవ్ గేమ్" ఠక్కున జవాబిచ్చింది తారా మణి.
>
> యం. లక్ష్మీనారాయణ, హైద్రాబాద్.

ఆమె కేవలం టీచర్ కాదు. షి ఈజ్ మై ఫ్రెండ్, మై ఫిలాసఫర్, మై గైడ్... నా కన్నతల్లి కన్నా ఆమె నాకు ఎక్కువ. ఆ రోజు మేడమ్ నన్ను కొట్టి వుండకపోతే ఈ రోజు నేను డాక్టర్‌ని అయ్యి వుండేవాడ్ని కాదు...

డుంబు కళ్ల నుంచి కారుతున్న ఆనంద భాష్పాలతో శేఖర్ వంచుకోకుండా వుండలేకపోయాడు. అతని కళ్ల నుంచి కూడా ధారావాహికంగా అశ్రువులు వర్షపు చినుకుల్లా రాలుతున్నాయి.

టాంక్‌బండ్ మీద నియోన్ లైట్ల వెలుగు ఆమె ఎర్రటి చీర మీద ఫోకస్ అవుతూ అతని కళ్లకు దేవతలా కనిపించింది. ఆమె దగ్గరగా వెళ్లి ఆమె చేతుల్ని తన చేతులతో పట్టుకొని నన్ను క్షమించండి. మిమ్మల్ని అపార్థం చేసుకున్నాను...


శేఖర్ కళ్ల నుంచి కారుతున్న కన్నీళ్లు ఆమె చేతుల మీద పడి ఆమెకు వెచ్చగా తగులుతున్నాయి.

"ఇందులో క్షమించడానికేం లేదు. ఆరోజు డుంబూని నేను కావాలని కొట్టలేదు. ఏదో ఆవేశం కట్టలు తెంచుకొని నన్నావని చేయించింది. అతను చదువు మానేయడానికి కారణం, నేనైనందుకే డుంబు జీవితాన్ని ఛాలెంజ్‌గా తీసుకున్నాను. అతన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టాలని కంకణం కట్టుకున్నాను. అనుకొన్నది సాధించాను" ఆమెలో విజయగర్వం... అణువణువు తొణికిసలాడుతోంది.

"అయితే ఒక పని చేయండి. రోజూ ఒకో స్టూడెంట్‌ని చావచితకకొడతూ వుండండి. వాళ్లందరూ కూడా డుంబూలా తయారవుతారేమో!"

అతని మాటలకు రజనీ, డుంబూలు విరగబడి నవ్వసాగారు. వాళ్ల నవ్వులతో శేఖర్ కూడా శృతి కలిపాడు.

## హెల్మెట్ బార్



దూరాన్నుంచీ సందర్శకుల ఊహాకు పరీక్ష పెడుతుందీ నిర్మాణం. దగ్గర్నుంచీ చూస్తే మునుపెన్నడూ ప్రపంచంలో మరెక్కడా చూడవంత పెద్ద హెల్మెట్ అది. అందుకే గిన్నిస్‌బుక్‌లో ప్రవేశాన్ని సంపాయించుకుంది. ఇప్పుడు దీన్ని ప్రదర్శనకు పెట్టలేదు. ఆ పనెటూ అయిపోయింది కాబట్టి ఈ మహా హెల్మెట్ ధ్యేయాన్ని మార్చుకుంది.

ప్రపంచ రికార్డు పొందిన హెల్మెట్ బార్ అండ్ రెస్టారెంట్‌లో కూచుని చల్లగా బీరు తాగుతూ వీడియో సినిమాలు చూస్తూ కులాసాగా గడిపామనే వెచ్చని అనుభూతిని కష్టమర్లకి అందివ్వడం కోసం బార్‌గా మార్చాడు దీన్ని. అరుదైన ఆకారంలో ఉండే ఈ బార్ బ్రసిలియా రేస్ ట్రాక్‌కి చాలా దగ్గర్లో ఉంది. ఈ నేపథ్యం మందు ప్రియులకు మరింత మజానిస్తుందేమో!

— సేకరణ : వల్లాల శ్రీనివాసరావు.